# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

VC NEWS

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ నవంబర్ 24 ఆదివారం 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 119

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## హైదరాబాద్ తాగునీటిపై
# సర్కార్ ఫోకస్

జలమండలి, ఇరిగేషన్ ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ తాగునీటి అవసరాలకు 20 టీఎంసీల గోదావరి జలాల తరలింపుపై అధికారులతో సమీక్షించారు. కొండపోచమ్మ, మల్లన్నసాగర్ నుంచి నీటి తరలింపుపై నివేదిక ఇవ్వాలని అధికారులను సీఎం ఆదేశించారు.



హైదరాబాద్ సీఎం రేవంత్ రెడ్డి తో జూబ్లీహిల్స్ నివాసంలో జలమండలి, ఇరిగేషన్ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీ ల గోదావరి జలాల తరలింపు పైన సమీక్ష జరిపారు. కొండపోచమ్మ , మల్లన్న సాగర్ ప్రాజెక్టు ల నుంచి నీటి తరలింపు పైన సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఏ ప్రాజెక్టు నుంచి నీటి తరలింపునకు ఎంత వ్యయం అవుతుంది, నీటి లభ్యత పైన పూర్తి అధ్యయనం చేయాలని సూచించారు.

వచ్చే నెల 1 తేదీ వరకు టెండర్లకు వెళ్లేలా కార్యచరణ రూపొందించాలి. మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఈ సమీక్ష లో మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ సెక్రటరీ ప్రశాంత్ జె. పాటిల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



2లో

## రెండు రాష్ట్రాల్లోనూ అధికారం
# యధాతథం

మహారాష్ట్రలో మహాయతి కూటమిదే అధికారం

జార్ఖండ్‌లో మళ్లీ సత్తా చాటిని హేమంత్ సోరెన్

జార్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారు



2లో

## మహారాష్ట్ర పట్టం..
# మహా'యుక్తి'కే..!

మహారాష్ట్రలో మహాయతి జోరు

తదుపరి సిఎం ఫడ్నవీస్ అంటూ ప్రచారం

నేడు ముంబైకి కేంద్ర పరిశీలకులు



2లో

## మహారాష్ట్రలో కాంగ్రెస్‌ను
# తిప్పికొట్టారు

తెలంగాణలోనూ వ్యతిరేకత వస్తోంది: బండి



## రైతులకు అండగా
# నిలుస్తాం

**పట్నం మహేందర్ రెడ్డికి కెటిఆర్ పరామర్శ**

**రేవంత్ తప్పులను ప్రజలు లెక్కిస్తున్నారని వ్యాఖ్య**

హైదరాబాద్: బలహీనవర్గాల రైతుల తరఫున పోరాటం చేసిన పాపానికి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి జైల్లో గడపాల్సి వస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. చర్లపల్లి జైలులో ఉన్న నరేందర్‌రెడ్డితో ములాఖత్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

'30 మంది అమాయక రైతులను జైల్లో పెట్టారు.. వాళ్ల కోసం పోరాటం చేయండి. ఫార్మా విలేజ్‌ను ప్రజలపై రుద్దుతున్నారని.. అక్కడి పేదల పక్షాన పోరాడాలని ములాఖత్ సందర్భంగా పట్నం నరేందర్‌రెడ్డి చెప్పారు. భూములు ఇవ్వం అన్నందుకు.. కాంగ్రెస్ కార్యకర్తలు ఇష్టం వచ్చినట్టు అరాచకాలు చేస్తున్నారు. కొడంగల్‌లో సర్పంచ్‌గా పనిచేసిన వ్యక్తి.. కాంగ్రెస్ పాలనలో అవమానం భరించలేక ఆత్మహత్య

చేసుకున్నారు. ఆయన ఇంటికి అడ్డంగా గోడ కట్టి దారి లేకుండా చేస్తే అవమానం భరించలేక క్షోభతో బలవన్మరణానికి పాల్పడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి చక్రవర్తి, నియంత కాదు. సొంత నియోజకవర్గమైతే అదేమైనా మీ సామ్రాజ్యమా ?నాడు శిశు పాలుని పాపాలు లెక్క పెట్టినట్టు.. నేడు రేవంత్ పాపాలను

మిగతా 2లో

## మోడీ నాయకత్వానికి అండగా
# మహారాష్ట్ర



**హైదరాబాద్:** ఏ ఎన్నిక జరిగినా బీజేపీదే విజయమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మోదీ నాయకత్వానికి అండగా నిలిచినందుకు మహారాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మహావికాస్ అఘాడీ కూటమి విద్వేషాలు ప్రచారం చేశారని విమర్శించారు. ఎంవీఏ కూటమిని ప్రజలు నమ్మలేదన్నారు కిషన్ రెడ్డి. మహారాష్ట్ర ప్రజలు వారసత్వం చూడలేదన్నారు మహారాష్ట్రలో ఎన్డీయే కూటమికి ఓట్లు, సీట్లు భారీగా పెరిగాయన్నారు కిషన్ రెడ్డి. శరద్ పవార్ శకం ముగిసిందన్నారు. కాంగ్రెస్ కులం,మతం పేరుతో ప్రచారం చేసిందని.. మహారాష్ట్ర, జార్కండ్ లో కలిపి కాంగ్రెస్ కు 30 సీట్లు కూడా రాలేదని ఎద్దేవా చేశారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ పై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతోందన్నారు.ఒ౫ాక్ష ఖీఇంఆ । మహారాష్ట్రలో సీఎం ఈవీఎం కుట్ర అంటూ కాంగ్రెస్ కూటమి నేతలు తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు కిషన్ రెడ్డి. సంజయ్ రౌత్ వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. ఓడిపోయినప్పుడు ఈవీఎంలపై ఆరోపణలు చేయడం కాంగ్రెస్ కు అలవాటుగా మారిందని విమర్శించారు. కర్ణాటక, జార్ఖండ్, తెలంగాణలో గెలిచినప్పుడు ఈవీఎంలపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ మూడు రాష్ట్రాలకే పరిమితమైందన్నారు.



2లో

## రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులు
# దారుణం

నిమ్స్‌లో గిరిజన విద్యార్థికి కవిత పరామర్శ

# వయనాడ్‌లో భారీ విజయం



2లో

తొలిసారి లోక్‌సభలో అడుగుపెడుతున్న చెల్లి

అన్న రాహుల్ మెజార్టీని దాటేసి రికార్డ్ మెజార్టీ

రికార్డె మెజార్టీపై సిఎం రేవంత్ హర్షం



2లో

# ఆగ్నేయ బంగాళాఖాతంలో

అల్పపీడనం ఏర్పడే అవకాశం

ఏపీ, తెలంగాణలోకి కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు

# నరేందర్‌రెడ్డి రెచ్చగొట్టడం వల్లే లగచర్లలో దాడి

వికారాబాద్ జిల్లా లగచర్ల దాడి కేసులో పట్నం నరేందర్ రెడ్డి వేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో మరోసారి వాదనలు జరిగాయి.హైదరాబాద్: వికారాబాద్ జిల్లా లగచర్ల దాడి కేసులో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో మరోసారి వాదనలు జరిగాయి. కొడంగల్ కోర్టు విధించిన రిమాండ్‌ను కొట్టివేయాలని పట్నం నరేందర్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. ఫార్మా విలేజ్ కోసం ప్రభుత్వం చేపట్టాలనుకున్న భూసేకరణకు వ్యతిరేకంగా, ప్రజలను రెచ్చగొట్టేలా నరేందర్ రెడ్డి మాట్లాడారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగేశ్వర్‌రావు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఆ వీడియోలను సీడీల రూపంలో కోర్టుకు అందజేశారు. నరేందర్‌రెడ్డి రెచ్చగొట్టడం వల్లే ప్రజలు కలెక్టర్, ఇతర అధికారులపై దాడికి పాల్పడ్డారని ఆయన వాదించారు.నరేందర్ రెడ్డిని కేబీఆర్ పార్కు వద్ద అరెస్ట్ చేయలేదన్నారు. కేబీఆర్ పార్కుకు వెళ్తుంటే అరెస్ట్ చేశారని ఆయన సమర్పించిన అఫిడవిట్‌లోనే ఉందని పీపీ కోర్టుకు తెలిపారు. 15మంది పోలీసులు మఫ్టీలో వచ్చి నరేందర్‌రెడ్డిని ఓ ఉగ్రవాదిలా అరెస్ట్ చేసి తీసుకుపోయారని ఆయన తరఫు న్యాయవాది గండ్ర మోహన్‌రావు కోర్టుకు తెలిపారు. అరెస్ట్‌కు సంబంధించిన కొన్ని ఫొటోలను కోర్టుకు అందించారు. అరెస్ట్ సమయంలో పోలీసులు సుప్రీంకోర్టు నిబంధనలు పాటించలేదని వాదించారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది.



వేగుచుక్క

# రెండు రాష్ట్రాల్లోనూ అధికారం యథాతథం



**న్యూఢిల్లీ:** మహారాష్ట్ర, ఝార్ఖండ్ శాసనసభల ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడయ్యాయి. మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి అఖండ విజయం సాధించింది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి కనీస పోటీ ఇవ్వలేకపోయింది. అటు ఝార్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు భిన్నంగా జేఎంఎం కూటమి జోరు ప్రదర్శించింది. ఈ క్రమంలో ఈ రెండు పార్టీలు మరోమారు ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఖాయమైంది. మహారాష్ట్రలోని నాగ్‌పుర్ సౌత్ వెస్ట్‌లో భాజపా అభ్యర్థి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఆధిక్యంలో ఉన్నారు. బారామతిలో ఎన్సీపీ అభ్యర్థి అజిత్ పవార్ ముందంజలో కొనసాగుతున్నారు. వర్లీలో శివసేన (యూబీటీ) అభ్యర్థి ఆదిత్య ఠాక్రే ఆధిక్యంలో ఉన్నారు. కోప్రిలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే ముందంజలో కొనసాగుతున్నారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల సరళి ప్రకారం.. మహారాష్ట్రలో మహాయుతి కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లను దక్కించుకుని భారీ మెజార్టీ దిశగా సాగుతోంది. ప్రస్తుతం ఈ కూటమి 153 స్థానాల్లో గెలిచి, మరో 75 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి 30 స్థానాల్లో విజయం సాధించి, 24 స్థానాల్లో ముందంజలో ఉంది. మహారాష్ట్రలో మొత్తం 288 శాసనసభ స్థానాలుండగా.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 145 ఎమ్మెల్యేలు అవసరం. ఝార్ఖండ్‌లో జేఎంఎం కూటమి 32 స్థానాల్లో విజయం సాధించి మరో 24 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు భాజపా నేతృత్వంలోని కూటమి 16 స్థానాల్లో గెలిచి, 8 స్థానాల్లో ముందంజలో ఉంది. ఈ రాష్ట్రంలో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలుండగా.. మ్యాజిక్ ఫిగర్ 41.బర్‌హైత్‌లో ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ ఆధిక్యంలో కొనసాగుతున్నారు. గండేలో ఆయన భార్య కల్పనా సోరెన్ ముందంజలో ఉన్నారు. జార్ఖండ్ ఎన్నికల తుది ఫలితాలు రాత్రికి తర్వాత వెల్లడి కానున్నాయి. అయితే ఎన్నికల కమిషన్ ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో భారత కూటమి మెజారిటీ సాధిస్తుందని తెలుస్తోంది. ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో మరోసారి హేమంత్ సోరెన్ ప్రభుత్వం ఏర్పాటు కానుంది. తాజా సమాచారం ప్రకారం జార్ఖండ్‌లో ఇండియా అలయన్స్ 50 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఎన్డీయే 29 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. మిగిలిన 2 స్థానాల్లో ఇతరులు ఆధిక్యంలో ఉన్నారు. ఇప్పుడు పరిస్థితి చూస్తే ఈసారి కూడా జార్ఖండ్‌లో మరోసారి హేమంత్ సోరెన్ గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. జార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ స్థానాలకు ఓట్ల లెక్కింపు జరుగుతోంది. తొలుత పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కించి, కొంత సమయం తర్వాత ఈవీఎం యంత్రాల ఓట్ల లెక్కింపు పక్రియ

చేపట్టారు. మొదటి పోకడలు ఇప్పుడే ఉద్భవించడం ప్రారంభించాయి. క్రమంగా ఫలితాలపై స్పష్టత వస్తుంది. జార్ఖండ్‌లో 13 నుంచి 27 రౌండ్ల వరకు ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఈసారి ఇద్దరు ముఖ్యమంత్రులు, మాజీ ఉపముఖ్యమంత్రులు ఎన్నికల పోరులో ఉన్నారు. ఒకవైపు భారత కూటమి, మరోవైపు ఎన్డీయే ఉంది. జార్ఖండ్‌లో 24 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయానికి బ్రేక్‌పడింది. హేమంత్ సోరెన్ ట్రెండ్స్‌లో పునరాగమనం చేస్తున్నాడు. నిజానికి 24 ఏళ్ల జార్ఖండ్ చరిత్రలో ఏ పార్టీ కూడా వరుసగా రెండోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఎప్పుడూ జరగలేదు. అయితే ఈసారి మాత్రం ఆ ట్రెండ్ మారే విధంగా అనిపిస్తోంది. కాగా ఎన్డీయే తరపున బీజేపీ 81 స్థానాలకు గాను 68 స్థానాల్లో, ఏజేఎస్‌యూ 10 స్థానాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టాయి. జేడీయూకు రెండు సీట్లు, చిరాగ్ పాశ్వాన్‌కు చెందిన ఎల్‌జేపీ-రామ్‌విలాస్‌కు ఒక సీటు ఇచ్చారు. 2019 ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసి 79 మంది అభ్యర్థులను నిలబెట్టగా, ఒఎ÷ూజ 53 మంది అభ్యర్థులను ప్రకటించింది.

# మహారాష్ట్ర పట్టం.. మహా'యుక్తి'కే..!

**ముంబయి:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో హాయుతి జోరు చూపిస్తోంది. 288 అసెంబ్లీ స్థానాల్లో 200కు పైగా సీట్లలో భాజపా కూటమి ఆధిక్యంలో ఉంది. ఈ తరుణంలో మహారాష్ట్ర తదుపరి సీఎంపై చర్చ మొదలైంది. భాజపా నేత దేవేంద్ర ఫడణవీస్‌కే ముఖ్యమంత్రి పదవి దక్కే అవకాశాలు ఉన్నాయని ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఫడణవీస్ మహారాష్ట్ర సీఎంగా బాధ్యతలు స్వీకరిస్తారని భాజపా నేత ప్రవీణ్ ధరేకర్ వెల్లడించారు. అలాగే ఆయనతో మహారాష్ట్ర భాజపా అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాన్కులే భేటీ కానున్నారు. మరోవైపు కమలం పార్టీ అగ్రనాయకత్వం ఆదివారం ముంబయికి

కేంద్ర పరిశీలకులను పంపనుందని తెలుస్తోంది. వారు కూటమి పార్టీలతో చర్చలు జరపనున్నారు. ఈనెల 26తో మహారాష్ట్ర అసెంబ్లీ గడువు ముగుస్తున్న నేపథ్యంలో గెలిచిన కూటమి 72 గంటల్లోగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాల్సి ఉంది. ఇదిలాఉంటే.. నాగ్‌పూర్ సౌత్‌వెస్ట్ నియోజకవర్గం నుంచి వెలువడుతోన్న ఫలితాల్లో ఈ మాజీ ముఖ్యమంత్రి ఆధిక్యంలోకొనసాగుతున్నారు.మహాయుతిలోని భాజపా 149, శివసేన 81, ఎన్సీపీ 59 స్థానాల్లో పోటీ చేశాయి. విపక్ష ఎంవీఏలోని కాంగ్రెస్ 101, శివసేన (ఒటటరజీల) 95, ఎన్సీపీ (÷ూఖ) 86 సీట్లలో బరిలో దిగగా.. బీఎస్పీ 237 చోట్ల, ఎంఐఎం 17 స్థానాల్లో పోటీ చేశాయి. మహాయుతి తొలి విజయాన్ని దక్కించుకుంది. వడాలలో 59,764 ఓట్ల మెజార్టీతో భాజపా అభ్యర్థి కాళిదాస్ నీలకంఠ్ గెలుపొందారు.



# ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం

## ఏపీ, తెలంగాణలోకి కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు

**అమరావతి:** దక్షిణ అండమాన్ సమీపంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. రెండు రోజుల్లో అది వాయుగుండంగా బలపడుతుందని భారత వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. నేటి నుంచి ఏపీ, తెలంగాణలోకి కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. రాయలసీమలో భారీ వర్షాలు కురవొచ్చని తెలిపింది. ఈ అల్పపీడనం తుఫాన్‌గా బలపడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు వాతావరణ నిపుణులు చెబుతున్నారు. తర్వాత తీవ్ర వాయుగుండంగా



బలహీనపడి, 27 నాటికి తమిళనాడు లేదా ఏపీలో తీరం దాటుతుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక.. అల్పపీడనం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం,

నెల్లూరు, అనంతపురం, సత్యసాయి, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. నెల్లూరు, కర్నూలు, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్ఆర్ కడప, నంద్యాల, పశ్చిమ గోదావరి, పల్నాడు, కోనసీమ, అల్లూరి సీతారామరాజు , ఏలూరు జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడనున్నాయి. ఇక తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి. హైదరాబాద్‌లో రాత్రి పూట చలి మరింతగా పెరగనుంది.

అయితే, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం.. పశ్చిమ-వాయువ్య దిశగా పయనిస్తూ దక్షిణ బంగాళాఖాతంలోని నవంబర్ 25న వాయుగుండం

ఏర్పడే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది..

వాయువ్య దిశగా కదులుతూ తదుపరి 2 రోజుల్లో తమిళనాడు-

శ్రీలంక తీరాలు వైపు వెళ్లే అవకాశం ఉందని పేర్కొంది.. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్, రాయలసీమలో ఈరోజు, రేపు, ఎల్లుండి తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనావేసింది..

# మహారాష్ట్రలో కాంగ్రెస్‌ను తిప్పికొట్టారు

## తెలంగాణలోనూ వ్యతిరేకత వస్తోంది: బండి

**కరీంనగర్:** తెలంగాణలో ప్రజా తిరుగుబాటు రాబోతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు కాంగ్రెస్ పాలన పట్ల విసుగు చెందారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ యుద్ధం ప్రకటించబోతోందన్నారు. మహారాష్ట్రలో ఎన్ని అబద్దాలు ప్రచారం చేసినా కాంగ్రెస్



కూటమిని నమ్మలేదన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కరీంనగల్‌లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ కూటమి ముక్కలు కావడం ఖాయమన్నారు. తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు మొదలుకాబోతున్నాయని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆ పార్టీ ఎమ్మెల్యేలే కూలుస్తారని స్పష్టం చేశారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా మహారాష్ట్రలో పట్టిన గతే పడుతుంది. ఎందుకంటే ఒక్క హామీలను అమలు చేయలేదు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

# వయనాడ్‌లో భారీ విజయం

**వయనాడ్:** కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ తొలి అడుగులోనే విజయఢంకా మోగించారు. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో భారీ విజయాన్ని దక్కించుకున్నారు. ఈ స్థానంలో తన సమీప అభ్యర్థిపై 3.94లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. దీంతో అన్నా చెల్లెల్లిద్దరూ లోక్‌సభ సభ్యులయ్యారు. తల్లి సోనియా ఇప్పటికే రాజ్యసభలో ఉన్నారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈ స్థానంలో తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన 3.64లక్షల ఓట్ల మెజార్టీని ప్రియాంక దాటేశారు. వయనాడ్‌లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ నేత పీపీ సునీర్‌పై 4.3 లక్షల మెజార్టీతో రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ.. సీపీఐ నాయకురాలు అన్నీ రాజాపై 3.64 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాయ్‌బరేలీలోనూ విజయం సాధించడంతో ఆ తర్వాత ఈ స్థానాన్ని వదులుకున్నారు. దీంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్య మైంది. అనంతరం ప్రియాంక రంగంలోకి దిగారు. ఝార్ఖండ్ తొలి విడత ఎన్నికలతో పాటుగా నవంబర్ 13న ఈ స్థానంలో పోలింగ్ జరిగింది.



వయనాడ్ ఉప ఎన్నికల్లో యూడీఎఫ్ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రియాంక గాంధీ రికార్డు మెజారిటీతో ప్రభంజనం

సృష్టించారు. 2024 ఎన్నికల్లో రాహుల్ గాంధీ పేరిట నమోదైన మెజారిటీ రికార్డును ప్రియాంక బద్దలు కొట్టారు. శనివారం మధ్యాహ్నం వయనాడ్‌లో ప్రియాంక గాంధీ మెజారిటీ 3 లక్షల 77 వేల 517 ఓట్లు దాటింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో

రాహుల్ గాంధీకి వయనాడ్‌లో 3,64,422 ఓట్ల మెజారిటీ దక్కింది. ఈ రికార్డును బద్దలు కొట్టి అన్న మెజారిటీ రికార్డును తిరగరాసిన చెల్లిగా ప్రియాంక గాంధీ నిలిచింది. అన్ని రౌండ్ల కౌంటింగ్ పూర్తయ్యే సమయానికి వయనాడ్‌లో ప్రియాంక గాంధీకి 4 లక్షల మెజారిటీ దక్కొచ్చనే అంచనాలున్నాయి. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీకి ప్రజలు రికార్డు స్థాయిలో విజయాన్ని అందిస్తారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈమేరకు శనివారం రేవంత్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. వయనాడ్ ప్రజలు ఆమెకు రికార్డు స్థాయి విజయాన్ని అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఘన విజయంతో తొలిసారిగా ప్రియాంక గాంధీ పార్లమెంటులో అడుగుపెట్టబోతున్నారని హర్షాన్ని వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులు దారుణం

## నిమ్స్‌లో గిరిజన విద్యార్థికి కవిత పరామర్శ



**హైదరాబాద్:** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలల పరిస్థితిపై సమీక్షించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. కుమ్రంభీం అసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషితాహారం తిని అస్వస్థతకు గురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజ, ఆమె కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థులు ధర్నా చేస్తున్నా ప్రభుత్వం పట్టించు కోకపోవడం దారుణమన్నారు. 11 నెలల్లోనే 42 మంది విద్యార్థులు మృతి చెందడం బాధాకరమన్నారు. శైలజ పరిస్థితి విషమంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని విద్యార్థుల మరణాలన్నీ ప్రభుత్వ హత్యలేనని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ (ఐనూబ్గీ÷జీ ఇబరలిజీస)ఆరోపించారు. కుమ్రంభీం అసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషితాహారం తిని అస్వస్థతకు గురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజను పరామర్శించారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. బాగా చదువుకొని తన భవిష్యత్తు తీర్చి దిద్దుకుదామని ఎన్నో కలలు కన్న అభం శు భం తెలియని అమ్మాయి ఫుడ్ పాయిజన్‌తో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడటం విచారకరమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం ఖరీదు 42 మంది విద్యార్థుల ప్రాణాలని మండిపడ్డారు. హాస్టళ్లలో పురుగులన్నం తినలేక విద్యార్థులు ఆకలితో అలమటించినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అంతేకాదు టీచర్లు కావాలంటూ విద్యార్థులు రో÷-డదెక్కినా కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయిలేదని విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఘోరంగా విఫలమైందన్నారు. 11 నెలల కాంగ్రెస్ పాలనలో 42 మంది విద్యార్థులు ప్రభుత్వం నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయారని మండిపడ్డారు.

# రైతులకు అండగా నిలుస్తాం

ప్రజలు లెక్క పెడుతున్నారు. భూ కుంభకోణాలు, ఫార్మా విలేజ్ పేరిట దౌర్జన్యాలు చేస్తున్నారు. తమ భూములను ప్రభుత్వం దౌర్జన్యంగా గుంజుకుంటే ఇవ్వబోమన్న ఒకే ఒక్క మాటకి.. 30 మందికి పైగా రైతులు జైళ్లలో మగ్గుతున్నారు. వారి కుటుంబాలకు మేం ఒక్కటే చెబుతున్నాం.. మీరు భయపడాల్సిన అవసరం లేదు.. మీ వెనక కేసీఆర్ ఉన్నారు. తప్పకుండా న్యాయం, ధర్మం గెలుస్తుంది. రేవంత్ రెడ్డికి రాజకీయ భవిష్యత్తు లేకుండా గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.



# కుందర్కిలో ఏకైక హిందూ అభ్యర్థికి భారీ ఆధిక్యం

మొరాదాబాద్: ఉత్తరప్రదేశ్ లోని మొరాదాబాద్ జిల్లా కుందార్కి అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో భారీ ఉత్కంఠ నెలకొంది. ముస్లింల ప్రాబల్యం ఉన్న కుందర్కిలో ఏకైక హిందూ అభ్యర్థి భారీ ఆధిక్యం సాధించారు. ఇక్కడ బీజేపీ అభ్యర్థి రాంవీర్ ఠాకూర్ 50 వేలకు పైగా ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. అదే సమయంలో సమాజ్ వాదీ పార్టీ బలపర్చిన బలమైన నాయకుడు హాజీ మహ్మద్ రిజ్వాన్ 12 గంటల వరకు కేవలం 7 వేల ఓట్లు మాత్రమే సాధించగలిగారు. ప్రస్తుతం కొనసాగుతున్న ట్రెండ్స్ ప్రకారం కుందర్కి నుంచి బీజేపీ అభ్యర్థి రాంవీర్ ఠాకూర్ విజయం దాదాపు ఖాయమని భావిస్తున్నారు.కుందర్కి ఉప ఎన్నికలో 11 మంది ముస్లిం అభ్యర్థులలో బీజేపీ తరుపున ఒక్కడే హిందూ అభ్యర్థిని నిలబెట్టింది. అదే సమయంలో, ఎస్పీ తన అభ్యర్థిగా సుమారు 40 సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగిన హాజీ మహ్మద్ రిజ్వాన్‌కు బరిలోకి దింపింది. 2002లో కుందర్కి స్థానం నుంచి తొలిసారి ఎన్నికల్లో గెలుపొందారు. అయితే 2007లో బీఎస్పీకి చెందిన హాజీ అక్బర్ చేతిలో ఓడిపోయారు. కానీ 2012, 2017లో పునరాగమనం చేసి కుందర్కి సీటును వరుసగా రెండుసార్లు గెలుచుకున్నారు. ఈ సీటు %వ్రా%కి కంచుకోటగా పరిగణిస్తారు. అయితే ఈసారి సమాజ్ వాదీ పార్టీ బలమైన కోటను %దీజ్రీ% బద్దలు కొట్టింది. ఇది అఖిలేష్ యాదవ్‌కు పీడకల లాంటిదే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఇప్పటి వరకు అందుతున్న ఫలితాలు చూస్తుంటే, కుందర్కిలో ముస్లిం ఓట్లను చీల్చడం వల్ల బీజేపీకి లాభం వచ్చిందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అంతేకాకుండా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ దూకుడు ప్రచారం కూడా పార్టీకి లాభించింది. రామ్‌వీర్ ఠాకూర్ స్వయంగా ముస్లిం ఓటర్లలో చేరిపోవడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. బీజేపీ ముస్లిం విభాగం, ముస్లిం నేతలు కుందర్కిలో క్యాంపులు వేసి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. అదే సమయంలో, సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థిపై అధికార వ్యతిరేకత కూడా కనిపించింది.

వేగుచుక్క

# అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి.

## - జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కర్.




**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, నవంబర్ 23:**

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు సమిష్టి సహకారంతో కృషి చేయాలని జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ షేట్కర్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.పి. మాట్లాడుతూ, 18వ లోకసభ ఏర్పడిన తర్వాత మొట్ట మొదటి సారీగా దిశ సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. అన్ని శాఖల అధికారుల సహకారంతో ప్రతిపాదించిన లక్ష్యాలను సాధించాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసే దిశగా పనిచేయాలని అన్నారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. దిశ సమావేశంలో వ్యవసాయం, విద్య, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమం, పౌరసరఫరాలు, ఉద్యాన పట్టు పరిశ్రమ, గనులు, భూగర్భ శాఖ, సివిల్సి, పురపాలక, నీటి పారుదల, మార్కెటింగ్, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, ప్రణాళిక, పంచాయతీ, రోడ్లు భవనాలు, జాతీయ రహదారులు, గృహ నిర్మాణం, ప్రజారోగ్యం, రెవిన్యూ, వైద్య ఆరోగ్యం శాఖలపై ఆయా శాఖాధికారులు వివరించారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిది క్రింద 147670 మంది రైతులకు రూ. 531.6 కోట్లు జమచేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం క్రింద ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 9.68 కోట్ల రూపాయలు ఖర్చుచేసి జరిగిందన్నారు. జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్, జననీ శిశు సురక్ష కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నాయని తెలిపారు. దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న గర్భిణీలకు ఉచిత రోగ నిర్ధారణ పరీక్షలు, మందుల సరఫరా, ఉచిత కాన్పు, ఉచిత భోజనం, ఉచిత రవాణా కల్పించడం జరుగుతున్నదని తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, 23 శాఖలు చేపడుతున్న కార్యక్రమాలను సమీక్షించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతున్నదని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యులు కే. వెంకట రమణా రెడ్డి, అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, మున్సిపల్ చైర్పర్సన్లు ఇందుప్రియ, గంగాధర్, శ్రీకాంత్, దిశ కమిటీ సభ్యులు నర్షియ నాయక్ జాదవ్, దేశ్ముఖ్ రాజు, నరేష్, పి.కవిత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి చిత్ర లేఖనం పోటీలకు "సత్యశోధక్" విద్యార్థిని.



**వేగుచుక్క న్యూస్, సిరికొండ, నవంబర్ 23:**

భారత ఇందన వనరుల మంత్రిత్వశాఖ మరియు ఇందన సంరక్షణ కమిటీ సంయుక్త సహాకారంతో నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెట్ ఆధ్వర్యంలో ఈ నెల 25న హైదారాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీలకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఫరీన్ ఎంపికయ్యారు. గత మాసం (అక్టోబర్ )లో పాఠశాల స్థాయిలో 'శక్తి వనరుల పొదుపు అవశ్యకత' అనే అంశం పై నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్తిని ఫరీన్ (9వ తరగతి) రాష్ట్ర స్థాయి గ్రూప్-బి విభాగానికి ఎంపికైనందున పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య శనివారం విద్యార్థినికి ప్రత్యేక జ్ఞాపికను అందించి అభినందించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ, నిరంతర అభ్యాసం వలన నైపుణ్యాలు మెరుగు పడుతాయని, విద్యార్థులు చదువుతో పాటు ఇలాంటి ఆసక్తి ఉన్న అంశాలలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రాష్ట్రస్థాయి చిత్ర లేఖనం పోటీలలో ఉత్తమ ప్రతిభానైపుణ్యాన్ని ప్రదర్శించి రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగారెడ్డి, సతీష్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో విజయంపై బీజేపీ నాయకుల సంబరాలు.



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 23:**

మహారాష్ట్రలో మహాయుతి కూటమి భారీ విజయం సాధించడంతో బీజేపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. శనివారం నగరంలోని నిఖిల్ సాయి చౌరస్తా వద్ద టపాసులు కాల్చారు. అనంతరం స్వీట్లు పంచుకుని శు భాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, రాష్ట్ర నాయకులు పల్లె గంగారెడ్డి, నగర పాలక సంస్థ బీజేపీ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, నేతలు గద్దె భూమన్న, కార్పొరేటర్లు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి.

## - బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 23:**

జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ శివారు ప్రాంతాల్లో సర్వే నెంబర్168 ప్రభుత్వ స్థలంలో పేదలు గత సంవత్సరం కాలంగా గుడిసెలు వేసుకొని రాత్రి పగలు అక్కడే ఉంటున్నారని, వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత డిమాండ్ చేశారు. శనివారం బిఎల్ పి నగర కమిటి ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో ఏవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లత మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ ప్రాంతంలో ఎన్నికల సభ ఏర్పాటు చేసి పేదలు గుడిసెలు వేసుకున్న స్థలం ప్రభుత్వానిది అయితే, ఇంటి స్థలాలకు పట్టాలు ఇచ్చి ఇక్కడే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతామని వాగ్దానం చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 వందల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించినందున, సర్వే నెంబర్ 168 లో పేదలు వేసుకున్న గుడిసెలకు ఇంటి పట్టాలు మంజూరు చేసి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మౌనిక, జీజాబాయి, సమంతా, వాణి, ఉషా, పద్మిని, చంద్ర గౌడ్, కిషోర్, రాజేందర్, శ్రీనివాస్ లతోపా ఇళ్ల స్థలాల పోరాట సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య.

**వేగుచుక్క న్యూస్, హైదారాబాద్:**

శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. విజయవాడకు చెందిన కౌశిక్ రాఘవ(17) హైదరాబాదులోని మియాపూర్ శ్రీ చైతన్య కాలేజీలో ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. శుక్రవారం రాత్రి రాఘవ హాస్టల్ రూమ్‌లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# బీజేపీకి కొత్త ఛీఫ్



విజయవాడ:భారతీయ జనతా పార్టీ త్వరలో దేశవ్యాప్తంగా కొన్ని రాష్ట్రాల్లో అధ్యక్షులను మార్చనుంది. తెలుగు రాష్ట్రాలకూ కొత్త అధ్యక్షులు రానున్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం గట్టి పోటీ నడుస్తోంది. ఏపీలోనూ అధ్యక్ష పదవి మార్చాలని హైకమాండ్ నిర్ణయించింది. ఇప్పటికే పార్టీలోని అత్యున్నత నిర్ణాయక కమిటీ ఈ మేరకు అభిప్రాయ సేకరణ జరిపి నలుగురు పేర్లను షార్ట్ లిస్టు చేసినట్లుగా తెలుస్తోంది. ఇందులో ఇద్దరు ఇతర పార్టీల నుంచి వచ్చిన సీనియర్లుకాగా.. మరో ఇద్దరు ఆరెస్సెస్ నుంచి పార్టీ కోసం పని చేస్తున్న యువనేతలు ఉన్నట్లుగా బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. ఏపీ బీజేపీ ప్రస్తుత అధ్యక్షరాలు పురందేశ్వరికి జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉంది. నిజానికి ఆమె మొదటి నుంచి జాతీయ రాజకీయాల్లో ఉన్నారు. ఎన్నికలకు ముందు వ్యూహాత్మకంగా పురందేశ్వరికి పగ్గాలు ఇచ్చారు. ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో చురుగ్గా పని చేసే యువనేతకు చాన్స్ ఇస్తే.. పార్టీ కార్యకలాపాలు వేగం పుంజుకుంటాయని భావిస్తున్నారు. అద్యక్ష పదవిని మార్చాలని డిసైడైన తర్వాత పార్టీ నేతల నుంచి అభిప్రాయాలు సేకరించి.. సామాజికవర్గ సమీకరణాలను వడపోసిన తర్వాత నలుగురు పేర్లను ఫైనల్ చేసినట్లుగా తెలుస్తోంది. ఆ నలుగురులో ఇద్దరు సీనియర్లు సుజనా చౌదరి, ఆదినారాయణరెడ్డి ఇద్దరు ఉపాధ్యక్షులైన యువనేతలు విష్ణువర్ధన్ రెడ్డి, మాధవ్ ఉన్నట్లుగా తెలుస్తోంది. సామాజిక సమీకరణాలు, అనుభవం, పార్టీపై విధేయత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని అధ్యక్షుడిని ఖరారు చేయనున్నారు. సుజనా చౌదరి, ఆదినారాయణ రెడ్డి సుదీర్ఘ కాలం ఇతర పార్టీల్లో పని చేసి వచ్చారు. వారికి బీజేపీ భావజాలంపై ఎంత పట్టు ఉందన్నదానిపై ఇంకా స్పష్టత లేదు. అదే సమయంలో వారికి చాన్సిస్తే బీజేపీని సిద్ధాంతపరంగా అంటి పెట్టుకుని ఉండే క్యాడర్ ఎంత వరకు పని చేస్తారో చెప్పలేమన్న అభిప్రాయాలు ఎక్కువగా హైకమాండ్‌కు చేరుతున్నట్లుగా తెలుస్తోంది.పైగా వారు ఎమ్మెల్యేలుగా బాధ్యతల్లో ఉన్నారని..వారికి ఉన్న ఇతర వ్యాపకాలతో పార్టీకి పూర్తి సమయం కేటాయించడం కష్టమన్న వాదన కూడా ఉంది.ఇక రేసులో ఉన్న ఇద్దరు యువనేతలు, ప్రస్తుతం ఉపాధ్యక్షులుగా ఉన్న విష్ణువర్ధన్ రెడ్డి, మాధవ్ విషయంలో మాత్రం పెద్దగా అభ్యంతరాలు హైకమాండ్‌కు ఎవరూ చెప్పడం లేదంటున్నారు. వారిద్దరూ మొదటి నుంచి ఆరెస్సెస్, బీజేపీతో పెరిగారు. ఆరెస్సెస్ భావజాలంతో రాజకీయాలు చేస్తున్నారు. ఆరెస్సెస్ పెద్దలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. యువనేతలు .. ఇద్దరరికీ వేరే వ్యాపకాలు లేవు కాబట్టి పూర్తి స్థాయి సమయం పార్టీకి కేటాయిస్తారు. అదే సమయంలో ఏబీవీపీలోనూ జిల్లా, రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఇటీవలి కాలంలో వివిధ రాష్ట్రాల ఎన్నికల్లో చురుకైన పాత్ర కూడా పోషించారు.

# సిట్ వర్క్ షురూ..

తిరుమల:దేశవ్యాప్త సంచలనంగా మారిన తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి కేసు విచారణ వైపు అడుగులు వేస్తోంది. ఔఆఆః కాఫ్ నివేదిక ఆధారంగా నెయ్యిలో కల్తీ నిజమేనన్న టీటీడీ వాదన, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్న కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఎట్టకేలకు సుప్రీం కోర్టు దాకా వెళ్ళిన వ్యవహారంలో కేంద్ర బృందం కల్తీ నెయ్యి కేసును విచారించబోతోంది.శ్రీహరి భక్తులకు అత్యంత ప్రీతి పాత్రమైన లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేశారన్న అభియోగాలు, ఆరోపణల్లో నిజాలు నిగ్గు తేల్చేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)లో ఉండే అధికారులపై ఇప్పటికే స్పష్టత కూడా వచ్చింది. ఐదు మంది సభ్యులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలతో ఏపీ ప్రభుత్వం నుంచి గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి, విశాఖ రేంజి డీఐజీ గోపీనాథ్ జెట్టీల పేర్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇక సీబీఐ తరపున పాల్గొనే విచారణ అధికారుల పేర్లను ఆ దర్యాప్తు సంస్థ కూడా ఇప్పటికే ప్రకటించింది. సీబీఐ హైదరాబాద్ జోన్ జాయింట్ డైరెక్టర్ వీరేశ్ ప్రభు, విశాఖ ఎస్పీ మురళి రాంబాతో పాటు ఎఫ్ఎస్ఎస్ఏఐ (నాణ్యత హామీ) సలహాదారు డాక్టర్ సత్యేన్ కుమార్ పాండాలను నియమించింది.సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో ఈ సిట్ పని చేయనుండగా, ఇప్పటికే ఏపీ సర్కార్ సిట్ ను ఏర్పాటు చేసి కొంతమేర విచారించింది. కేంద్ర ప్రభుత్వ అధికారులతో సిట్ ఏర్పాటు చేయడానికి ముందే రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలోని అధికారుల బృందంతో కొంత దర్యాప్తు కూడా పూర్తి చేయించింది. విచారణ అధికారుల బృందం 3 రోజుల పాటు తిరుపతి, తిరుమలలో కూడా పర్యటించింది. కల్తీ నెయ్యి సరఫరాపై కేసు పెట్టిన ప్రొక్యూర్మెంట్ జీఎం మురళీకృష్ణ నుంచి వాంగ్మూలం తీసుకోవడంతో పాటు పిండిమర, ల్యాబ్ లను పరిశీలించి ప్రాథమిక నివేదిక రూపొందించింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సిట్ ను రాష్ట్ర ప్రభుత్వం పక్కన పెట్టింది. ప్రాథమిక సమాచార సేకరణలో భాగంగా సీబీఐ సిట్ బృందం టిటిడిలో సరకుల కొనుగోలు విధానం, టెండర్ల ప్రక్రియ, ల్యాబ్ లలో పరీక్షల తీరుపై వివరాలు సేకరించింది. నెయ్యి సరఫరా కాంట్రాక్టును దక్కించుకున్న సంస్థ మరో సంస్థ నుంచి సరకు సేకరించడం, ఆ సంస్థ మరో కంపెనీ నుంచి కొనుగోలు చేసిందన్న కొంత సమాచారాన్ని రాబట్టింది. ఈ నేపథ్యంలో దర్యాప్తు బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి సమగ్ర పరిశీలన చేసి, నివేదిక ఇవ్వబోతుండగా, సిట్ ఎంక్వయిరీ కి అవసరమైన ప్రత్యేక కార్యాలయం, కావాల్సిన వసతులపై సీబీఐ టీటీడీకి లేఖ కూడా రాసింది. క్షేత్రస్థాయిలో దర్యాప్తునకు సిద్ధమైన సిట్ టీం సహాయ సహకారాలు అందించేందుకుగాను 30 మంది అధికారులను తీసుకోనుంది. డీఎస్పీ స్థాయి నుంచి మినిస్టీరియల్ సిబ్బంది వరకు అవసరం ఉంటుందని భావించింది.ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించిన దర్యాప్తు బృందం అధికారులను కూడా ఎంపిక చేసుకోనుంది. కల్తీ నెయ్యి కేసు దర్యాప్తును తిరుపతి నుంచి చేపట్టేందుకు అనుగుణంగా కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోనుంది. ఈ మేరకు అవసరమైన అతిథిగృహాన్ని కేటాయించాల్సిందిగా టీటీడీని కోరిన సీబీఐ అలిపిరి వద్ద ఉన్న భూదేవి కాంప్లెక్స్ లో కార్యకలాపాలు సాగించేందుకు అనువైన ప్రాంతంగా భావిస్తోంది. శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యిని వాడినట్లు ఎన్డీడీబీ కాఫ్ నివేదిక లో పొందుపర్చిన అంశాలు, కల్తీ నెయ్యిలో పంది, గొడ్డు కొవ్వుతోపాటు చేప నూనె ఉన్నట్లుగా పరీక్ష నివేదికలో పొందుపరచిన

ఆధారాలను పరిగణలోకి తీసుకోనుంది. ప్రపంచ వ్యాప్తంగా పెద్ద ఎత్తున విమర్శలు వచ్చిన నేపథ్యంలో కల్తీ నెయ్యి వినియోగాన్ని నిగ్గు తేల్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా సీరియస్ గా పరిగణిస్తోంది.ఇక అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఏర్పాటైన సిట్ అక్రమాలను నిగ్గుతేల్చేందుకు సిట్ సభ్యులతోపాటు మొత్తం నలుగురు డీఎస్పీలు,

ఎనిమిది మంది సీఐలు, ఇద్దరు ఎస్సైల సేవలను వీరు వినియోగించు కోవాలని భావిస్తోంది. మరికొందరు మినిస్టీరియల్ సిబ్బంది అవసరం ఉందని ఇప్పటికే ప్రభుత్వాన్ని కోరింది.

వేగుచుక్క




## పుష్ప-2 నుంచి మరో సాంగ్ నేడు విడుదల

మరికొన్ని రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా పుష్ప 2 సందడి మొదలు కానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్‌తో పాటు పాటలు విడుదల చేయగా.. రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతున్నాయి. ఇదిలావుంటే మూవీ నుంచి ఐటం సాంగ్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. కిస్సిక్ అంటూ ఈ సాంగ్ రాబోతుండగా.. సుకుమార్, అల్లు అర్జున్ కాంబోలో వచ్చిన ఆ అంటే అమలాపురం, రింగ రింగా, ఊ అంటావా మావ సాంగ్‌లను మించి ఈ పాట ఉండబోతున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఈ పాటకు సంబంధించిన ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. ఫుల్ సాంగ్‌ను నవంబర్ 24న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది.

## చీరకట్టులో కవ్విస్తున్న రుక్మిణి అందం



కన్నడ భామ రుక్మిణి వసంత్ 'సప్తసాగరాలు దాటి' మూవీ సిరీస్ తో మంచి గుర్తింపు అందుకుంది. అందులో సెటిల్డ్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకుంది. ఈ సినిమా తర్వాత కన్నడ నాట రుక్మిణి స్టార్ట్ హీరోయిన్ గా మారిపోయింది. ఇక తెలుగు, తమిళ్ భాషలలో కూడా తెరంగేట్రం చేసింది. తెలుగులోకి ఇప్పటికే 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమాతో రుక్మిణి హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ పెద్దగా ఆకట్టుకోలేదు.కన్నడంలో 'బగీరా' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ మూవీ డిజాస్టర్ అయ్యింది. శివరాజ్ కుమార్ తో 'భారతి రంగల్' మూవీ రీసెంట్ గా రిలీజ్ అయ్యి పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. ఇక తమిళంలో విజయ్ సేతుపతి కి జోడీగా 'ఏస్' అనే సినిమా చేస్తోంది. అలాగే శివ కార్తికేయన్ ఏ ఆర్ మురుగదాస్ కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న చిత్రంలో కూడా రుక్మిణి వసంత్ హీరోయిన్ గా చేస్తోంది.తెలుగులో కొన్ని సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయని తెలుస్తోంది. ఇలా మెల్లగా ఒక్కో మెట్టు ఎక్కుతూ తన టాలెంట్ తో రుక్మిణి వసంత్ అందరికి చేరువ అవుతోంది. మరీ ఎక్కువగా గ్లామర్ అవుట్ ఫిట్ లతో కనిపించకపోయిన చక్కనైన చీరకట్టులో కూడా రుక్మిణి వసంత్ సమ్మోహనం చేస్తోంది. అందుకే ఆమెకి కుర్రాళ్ళు ఫ్యాన్స్ గా మారిపోతున్నారు. ఈ బ్యూటీని తెలుగులో మంచి సక్సెస్ ఫుల్ మూవీలో చూడాలని ఆమె ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.ఇదిలా ఉంటే రుక్మిణి వసంత్ ఇన్ స్టాగ్రామ్ లో యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా తన అప్డేట్స్ ని షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఆమె చేసిన బగీరా మూవీ ఓటీటీలోకి వచ్చింది. ఇందులో ఆమె లుక్స్ కి సంబందించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## నటలనలో అర్ధశతాబ్దం పూర్తి చేసుకున్న మోహన్ బాబు



తొలినాళ్లలో ఒక్కపూట భోజనం కరువే అని భావోద్వేగంమంచు మోహన్‌బాబు  నటనా ప్రయాణంలో 50వ వసంతంలోకి అడుగు పెట్టారు. 50 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పురస్కరించుకుని వచ్చే ఏడాది నవంబరు 22 వరకూ ప్రతినెలా ఓ వేడుకని నిర్వహించనున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. అందులో మోహన్‌బాబు మాట్లాడుతూ భావోద్వేగంగా మాట్లాడారు. 'నా తల్లిదండ్రులు ఆశీస్సులు, నటనలో నాకు జన్మనిచ్చిన దాసరి నారాయణరావుగారి దీవెనలు నాపై ఎప్పుడూ ఉంటాయి. సీనియర్ ఎన్టీఆర్, ఏయన్నార్, కృష్ణ, శోభన్‌బాబు ఎప్పుడూ నన్ను వారి సొంత తమ్ముడిలా భావించారు. అన్నిటికంటే ముఖ్యంగా అభిమానుల ప్రేమాభిమానాలే నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చాయి. 1975 మార్చి వరకు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నాను. భోజనం కూడా దొరక్క ఎన్నో రోజులు ఇబ్బందులు పడ్డాను. నేడు మీ అందరితో (మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్) కలిసి భోజనం చేయాలని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయమని విష్ణుని అడిగాను. 'మా' అధ్యక్షుడిగా విష్ణు ఎలా పనిచేస్తున్నారో ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఉన్నాను. 'మా' బిల్డింగ్ ఆలస్యం అవుతుందేమో కానీ విష్ణు చెప్పిన మాటను కచ్చితంగా నెరవేరుస్తాడు. దేశమే గర్వించదగ్గ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారు' అన్నారు. కులం కూడు పెట్టదని పెద్దలు చెబుతారు. నా కులం వాళ్లే నా సినిమా చూడమంటే ఒక్కడు చూడడు. నాకు అందరూ సమానమే. కులమతాలతో సంబంధం లేదు. అన్ని కులాలు ఒక్కటే. అందరూ నన్ను ఆశీర్వదించాలి. ఎన్నో మంచి పనులు చేశాను. వాటిని వేదికలపై చెప్పడం నాకు నచ్చదు. చనిపోయిన నటుడి భార్యకు ఉద్యోగం ఇప్పించాను. వాళ్ల పిల్లల్ని చదివించాను. ఆ పిల్లలు కూడా హీరోలు అయ్యారని విని సంతోషించాను. ఎంతో మంది పిల్లల్ని నేను చదివించాను. ఇలాంటి మంచి పనులు ఎప్పుడూ చేస్తూనే ఉంటాను. నా సినిమాల్లోనూ ఎంతోమందికి అవకాశాలు కల్పించాను. ఎవరికైనా చదువు విషయంలో ఇబ్బందులు ఉంటే నా యూనివర్సిటీ ఉందని మర్చిపోకండి' అన్నారు. ఇక కన్నప్ప చిత్రం గురించి చెబుతూ ఇది విష్ణు కెరీర్‌లో మైలు రాయి కావాలని కోరుకుంటున్నా' అన్నారు.






## రెహమాన్ బాటలోనే మోహిని డే విడాకులు

రెహమాన్‌తో సంబంధంపై సర్వత్రా పుకార్లుఆస్కార్ అవార్డ్ గ్రహీత, ప్రముఖ సంగీత దర్శకుడు, ఏ.ఆర్ రెహమాన్ సైరా బాను దంపతులు విడాకులు తీసుకోబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే వీరిద్దరి విడాకులు ప్రకటించిన కాసేపటికే తన భర్త నుంచి విడిపోతున్నట్లు రెహమాన్ టీమ్‌లోని బాసిస్ట్ మోహిని డే వెల్లడించారు. గత కొన్నేళ్లుగా ఆమె రెహమాన్ ట్రూప్‌లో కొనసాగుతున్నారు. అయితే రెహమాన్, మోహిని డే ఒకేరోజు విడాకులు ప్రకటించడంతో ఈ ఇద్దరి మధ్య సంబంధం ఉందని అందుకే విడాకులు తీసుకోబోతున్నారని వార్తలు వచ్చాయి. తాజాగా ఈ రూమర్స్‌పై మోహిని తన ఇన్‌స్టాగ్రామ్‌లో స్పందించింది. నేను విడాకులు ప్రకటించిన అనంతరం నుంచి మీ ఇంటర్వ్యూ కావాలని నాకు చాలా ఫోన్ కాల్స్ వస్తున్నాయి. అయితే వీళ్లంతా ఎందుకు ఇంటర్వ్యూ చేద్దాం అనుకుంటున్నారో నాకు తెలుసు. ఈ చెత్తకు ప్రచారమివ్వాలన్న ఆసక్తి నాకు ఏమాత్రం లేదు. ఇలాంటి రూమర్స్‌పై మాట్లాడి నా విలువైన సమయాన్ని వృథా చేసుకోలేను. దయచేసి నా వ్యక్తిగత గోప్యతను గౌరవించండి అంటూ మోహిని డే చెప్పుకొచ్చింది. మరోవైపు ఇదే విషయంపై రెహమాన్ భార్య సైరా తరఫు న్యాయవాది వందనా షా కూడా స్పందిస్తూ.. ఈ రూమార్స్‌లో ఎలాంటి నిజం లేదని క్లారిటీ ఇచ్చారు.

## రాజకీయాల్లోనూ స్టార్ పవన్ రానా షోలో నాని హాట్ కామెంట్స్

జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై  నటుడు నాని ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో పవన్‌కు మద్దతుగా నిలిచిన హీరోల్లో నాని (ఔజీనితి) ఒకరు. ఆయనకు మద్దతుగా పోస్ట్ పెట్టి తన అభిమానాన్ని చాటుకున్నారు. తాజాగా పవన్ గురించి రానా దగ్గుబాటి షోలో మాట్లాడారు. పవన్ సినిమాల్లోనే కాదు రాజకీయాల్లోనూ పవర్ స్టారే  అని అన్నారు. 'సినిమాల్లో పవన్ కల్యాణ్ స్టార్‌గా ఎలా ఎదిగారో తెలిసిందే. అయితే రాజకీయాల్లోనూ ఆయన అదే స్థాయిలో  ఎదిగారు. అక్కడ కూడా పవర్‌స్టార్ అని నిరూపించుకున్నారు. ఎంతోమందికి స్ఫూర్తినిచ్చారు' అని నాని అన్నారు.  కామెంట్స్‌పై రానా స్పందిస్తూ.. పవన్ చాలా కష్టపడి ఈ స్థాయికి వచ్చారు. ఆయన నిజంగానే సూపర్‌స్టార్ అని రానా అన్నారు. రాజకీయాలు కూడా సినిమాల్లాగే ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నానితోపాటు ప్రియాంక అరుల్ మోహన్ కూడా పాల్గొన్నారు. రానా  ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలిచ్చారు. ఈ షో తొలి ఎపిసోడ్‌ను గోవాలో జరుగుతోన్న 55వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫీ)లో ప్రత్యేకంగా ప్రదర్శించారు. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా 'ది రానా దగ్గుబాటి షో' పేరుతో ఓ టాక్ షో స్ట్రీమింగ్  కానుంది.



## నాగచైతన్య కొత్త సినిమా అనౌన్స్

స్టార్ హీరో అక్కినేని నాగచైతన్య కొత్త సినిమాను అనౌన్స్ చేశాడు. సాయి ధరమ్ తేజ్‌కి విరుపాక్ష లాంటి బ్లాక్ బస్టర్‌ను అందించిన దర్శకుడు కార్తీక్ వర్మ దర్శకత్వంలో చైతూ సినిమా చేయబోతున్నాడు.  నాగ చైతన్య పుట్టినరోజు కానుకగా శనివారం ఈ ప్రాజెక్ట్‌ను ఆఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. ఈ సందర్భంగా ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. ఎన్‌సీ24 అనే వర్కింగ్ టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రం సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో కథానాయికగా పూజా హెగ్డేను తీసుకోబోతున్నారని టాక్ నడుస్తుంది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లపై బోగవల్లి ప్రసాద్‌తో పాటు సుకుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మరోవైపు గతేడాది కస్టడీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చైతూ భారీ డిజాస్టర్‌ను అందుకున్నాడు. ఇక ప్రస్తుతం అతడి ఆశలన్ని తండేల్ చిత్రంపైనే ఉన్నాయి. కార్తికేయ 2 ఫేం చందూ మొండేటి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో సాయి పల్లవి కథానాయికగా నటిస్తుండగా.. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ నిర్మిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది.